

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు
తిరుపతి

సోమవారం 12 మే 2025




# భూకేటాయింపుల్లో రెవెన్యూ లీలలు

- ఫ్రీ...హెూల్డ్ బాధ్యులపై చర్యలకు రంగం సిద్ధం
- కొత్త పాలసీ రూపకల్పన దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు
- జిల్లాల వారీగా భూముల లెక్కలు తీస్తున్న ప్రభుత్వం
- వైసీపీ పాలనలో తలనొప్పిగా మారిన భూ బాగోతాలు
- భూముల లెక్కలు తేల్చేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు బ్లాక్లెయిన్ విధానం
- రాజకీయ నాయకుల అండదండలతో భూ ఆక్రమణలు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ప్రభుత్వ భూముల నిర్వాహణకు సంబంధించి కొత్త పాలసీకి రూపకల్పన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పరిశ్రమల స్థాపన, ఇళ్లస్థలాలు, ఇతర అవసరాల నిమిత్తం జరిపే భూ కేటా యింపులు, అసైన్డ్, అటవీ, దేవాదాయ శాఖ, వక్స్,పొరంబోకు.. ఇనాం భూములకు సంబంధించిన వివరాలను సేకరిస్తోంది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో చోటు చేసుకున్న భూ బాగోతాలు ప్రభుత్వానికి తలనొప్పిగా మారాయి. ప్రధానంగా అసైన్డ్ భూములు అప్పనంగా అన్యాక్రాంతం కావటంతో పాటు 22ఏ, ఫ్రీ హెూల్డు భూముల విషయంలో కూడా పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వం గుర్తించింది. దీంతో సమగ్ర మైన విధానంతో భూముల నిర్వహణ చేపట్టాలనే యోచనతో ఉన్నట్లు సమాచారం. అసైన్మెంట్ భూములు, ఫ్రీ హెూల్డు అక్రమాలు, పరిశ్రమలకు భూ కేటాయిం పులు, రీ సర్వే ప్రాజెక్టు, పేదలకు ఇళ్ల పట్టాలు, ల్యాండ్ బ్యాంక్ తదితర అంశాలకు సంబంధించి ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం

మిగతా 8లో

## మాతంగి వేషంలో గంగమ్మను దర్శించుకున్న భక్తులు





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా ఆదివారం మాతంగి వేషంవేసి భక్తులు అమ్మవారి అనుగ్రహం పొందారు. ఈ వేషం వేసే వాళ్లు తలకు పసుపు గుడ్డను జడలా కట్టి కొప్పు ముడివేసి దానికి మల్లె పూలను చుట్టుకుంటారు. శరీరమంతా గంధం పూసుకొని తెల్లగళ్ళ చీర లేదా పసుపు చీర కట్టుకొని రవిక తొడుక్కుని

మిగతా 8లో

## రూ.7.82 కోట్లతో రూరల్ మండలంలో అభివృద్ధి పనులు

2 లో

# తుడా చైర్మన్‌గా డాలర్స్ దివాకర్ రెడ్డి

### జిల్లాలో మరో ఇద్దరికి రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవులు

**తిరుపతి బ్యూరో/ మేజర్‌న్యూస్ ప్రతినిధి:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లాలోని పలువురు నేతలకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. ఆదివారం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల జాబితాలో తెలుగు దేశం పార్టీకి చెందిన ఇద్దరికీ, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్‌కు అవకాశం దక్కింది.



సుగుణమ్మ



పసుపులేటి హరిప్రసాద్

**తుడా చైర్మన్‌గా 'డాలర్స్ దివాకర్ రెడ్డి**

తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) చైర్మన్‌గా చంద్రగిరి నియోజకవర్గం పెరుమళ్ళపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ అధినేత పి.దివాకర్ రెడ్డిని నియమించారు. ఈయన చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ బలోపేతం కీలకంగా వ్యవహరించారు. అంతే కాకుండా చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నాని



డాలర్స్ దివాకర్ రెడ్డి

మిగతా 2లో

# అంగరంగ వైభవంగా నాగరప్పమ్మ జాతర వేడుకలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అంగరంగ వైభవంగా నాగరప్పమ్మ జాతర వేడుకలు ఘనంగా జరిగాయినాయుడుపేట మండలం పూదురులో గ్రామ దేవత నాగరప్పమ్మ జాతర మహోత్స వం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్బా రెడ్డి ఆహ్వానం మేరకు ఎంపీపీ కుర గొండ ధనలక్ష్మి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, నాయుడుపేట మండల రూరల్ అధ్యక్షులు ఓట్టురు కిషోర్ యాదవ్‌లు పాల్గొన్నారు. వారు నాయుడుపేట పట్టణ ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని నాగరప్పమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఉదయం 6 గంటల నుంచే భక్తులు అమ్మవారికి మొక్కుబడి పొంగళ్ళు పెట్టి నైవేద్యాన్ని సమర్పించారు. గ్రామాల ప్రజలు తమ మూగ జీవాలను తీసుకు వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేయించారు. నిర్వాహకులు మాట్లాడుతూ నాగరప్పమ్మ చాలా శక్తివంతమైన దేవత ఈమెకు కోపం వస్తే పశు సంపదకు వ్యాధులు వస్తాయనీ, పంటలు సరిగ్గా పండవనీ,వానలు పడవనీ ప్రజలు నమ్ముతారని ఈమె ఆగ్రహానికి గురవ్వకుండా ఉండేందుకు నాగరప్పమ్మ జాతర నిర్వహిస్తారని తెలిపారు. ఈ జాతర వేడుకల్లో పట్టణ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# స్వప్రయోజనానికి పార్టీని నాశనం చేయాలని చూస్తున్నారు

## సస్పెండ్ అయిన జెడ్పీటిసిపై వైకాపా నేతల ఫైర్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండతో జడ్పిటిసిగా గెలిచిన వ్యక్తి కేవలం తన స్వార్థం స్వప్రయోజనాల కోసం పార్టీని అడ్డుపెట్టుకుని లాభపడాలని చూస్తు న్నారని మండల వైకాపా నేతలు ఆరోపిం చారు. కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ భరత్ కార్యకర్తలకు అందుబాటులో ఉండడం లేదంటూ పుకార్లు సృష్టించి కార్యకర్తల మనోధైర్యాన్ని పోగొట్టే పనిలో ఉన్నాడన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భా వం నుంచి కష్టపడిన కార్యకర్తలు నాయకులు పార్టీ కోసం ప్రాణాలు ఇస్తున్నారని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పార్టీలోకి వచ్చి జడ్పిటిసి సభ్యుడిగా ఎన్ను కోబడిన శ్రీనివాసులు అంతకుముందు పార్టీ కోసం ఏం చేశారు చెప్పాలన్నారు. గతంలో పార్టీ అధికారంలో ఉంటే కూడా ఆయన మండలానికిగాని కార్యకర్తలకుగాని చేసిందేమీ లేదన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి నాయకులతో అంట కాకి తన సొంత పంచాయతీ సర్పంచిని ఓడించేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిన విషయం ఆధారాలతో నిరూపిస్తామ న్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగానే పనిచేశాడని ఆరోపించారు. కేవలం గతంలో పార్టీకి వ్యతిరేకంగా రెబెల్ ఎమ్మెల్యే అభ్యర్థు లుగా పోటీ చేసిన వ్యక్తులను పక్కన చేర్చుకుని పార్టీ పరువును దిగజార్చాలని చూస్తే అధిష్టా నం చూస్తూ ఊరుకోదన్నారు. ఇకపై పార్టీ గురించి గానీ కుప్పం ఇన్చార్జ్ భరత్‌పై గాని తప్పు డు ఆరోపణలు చేస్తే తగిన విధంగా బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ దండపాణి, కోకన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, మాజీస్టేట్ డైరెక్టర్ కృష్ణమూర్తి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, నాగరాజు, మురుగేష్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయానికి తాళాలు ఉండవా..!

## వెలుగు కార్యాలయంలో కుక్కలు విశ్రాంతి

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని వెలుగు కార్యాలయం(మహిళ సమాఖ్య కార్యాలయం) గత రెండు రోజులుగా శనివారం, ఆదివారం సెలవు కావడంతో కార్యా లయం తాళాలు వేయిక బహిరంగం గా తలుపులు తెలుసుకొని ఉండడంతో కుక్కలు కార్యాలయంలోని గదులలో విశ్రాంతితీసుకుంటున్నాయి. వివరాలు మేరకు రెండవ శనివారం ఆదివారం సెలవు కావడంతో గురువారం సాయంత్రం హడావుడిగా విధులు ముగించుకుని ఎవరికి వారువెళ్లిపోయినట్లు ఉన్నారు. లేదా ఇన్చార్జి ఏపిఎం నిర్లక్ష్యంగా వదిలేశారా అన్న విషయం తెలియ రాలేదు, ముఖ్యంగా వెలుగు కార్యాలయంలోని, కంప్యూటర్ సిస్టమ్స్, రికార్డులు, ఫర్నిచర్స్ ఉన్నాయని కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న విషయం తెలుస్తుంది ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇన్చార్జి ఏపిఎంపై చర్యలు తీసుకోవాలని పొదుపు సభ్యులు కోరుతున్నారు.




**ఏరియా కో ఆర్డినేటర్ వివరణ...** వాకాడు వెలుగు ఏపియం నిర్లక్ష్యంపై ఏరియా కో ఆర్డినేటర్ ను వివరణ కోరగా అందుకు బాధ్యులైనా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.







# తుడా చైర్మన్‌గా డాలర్స్ దివాకర్ రెడ్డి

గెలుపొందడంలో డాలర్స్ దివాకర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు. అలాగే తిరుపతి శ్రీకాళహస్తి నియోజకవర్గం అభ్యర్థుల గెలుపు కోసం విశేషంగా పనిచేశారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం దివాకర్ రెడ్డి సేవలను గుర్తించి నామినేటెడ్ పదవుల్లో సముచితస్థానం కల్పించారు. తుడా చైర్మన్ టీటీడీ పాలకమండలి ఎక్స్ ఆఫీషియో వ్యవహరించ నున్నారు.

**రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్...** జనసేన పార్టీ చిత్తూరు ఉమ్మడి జిల్లాలో బలోపేతం చేయడంలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మొదటినుంచి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ వస్తున్నారు. తిరుపతిలో జనసేన పార్టీ ఎమ్మెల్యే గా ఆరణి శ్రీనివాసులు గెలుపులో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ వ్యూహాత్మకంగా వ్యవహరించి టిడిపి బిజెపి నేతలను కార్యకర్తలను సమన్వయం చేసుకొని కీలకంగా వ్యవహరించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు మొదటినుంచి వీర విధేయుడుగా ఆయన ఆదేశాలతో పాటు పార్టీ విధివిధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళుతూ జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. గతంలో ఈయన టీటీడీ బోర్డు సభ్యులుగా కూడా పని చేశారు. జనసేన పార్టీ అధిష్టానం పసుపులేటి హరిప్రసాద్ సేవలను గుర్తించి ఆదివారం ప్రకటించిన నామినేటెడ్ పదవులలో ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు.

**రాష్ట్ర క్లీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా సుగుణమ్మ...** తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మకు ఆంధ్రప్రదేశ్ క్లీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈమె గతంలో రెండు పర్యాయాలు తిరుపతి ఎమ్మెల్యేగా పనిచేశారు. ఈమె భర్త వెంకటరమణ ఎమ్మెల్యేగా ఉంటూ మృతి చెందారు. ఆయన మరణానంతరం ఈమె రాజకీయాల్లోకి వచ్చారు. తిరుపతి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కావడంలో కీలకంగా వ్యవహరిస్తూ పార్టీ అధిష్టానం విధి విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లతో పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళుతున్నారు. తిరుపతిలో జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపులో కీలకంగా వ్యవహ రించారు. ఈ నేపథ్యంలో టిడిపి అధిష్టానం ప్రకటించిన రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవులలో రాష్ట్ర క్లీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా సుగుణమ్మ నియమితులయ్యారు.

**అభినందనల వెల్లువ...** తిరుపతి జిల్లాకు చెందిన రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవులలో ముగ్గురికి అవకాశం రావడంతో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు వారిని అభినందనలతో ముంచెత్తారు.

# రూ.7.82 కోట్లతో రూరల్ మండలంలో అభివృద్ధి పనులు

## పైలాన్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఆదివారం అనంతాపురం కాంప్లెక్స్ వద్ద రూరల్ మండలంలో రూ.7.82 లక్షలతో చేపట్టనున్న 92 అభివృద్ధి పనుల పైలాన్‌ను ఆవిష్కరిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూర్ రూరల్ మండలంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతోందని, ఇప్పటికే సిమెంట్ రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మించి నట్లు చెప్పారు. ఇంకా కాలువలు, రోడ్లు, కొన్ని మౌలిక సదుపాయాల భవనాలు నిర్మించాల్సి ఉందని.. రానున్న రోజుల్లో వీటిపై దృష్టి పెడతా మన్నారు. బిఎన్నార్ పేట వంతెన, రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. మరోవైపు పైవెంకటాపురం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో త్వరలోనే ఆరు కంపెనీలు ప్రారంభమవు తాయని ఇందులో స్థానిక యువతకు ఎక్కువ ఉద్యోగాలు ఇవ్వాలని కంపెనీలకు స్పష్టంగా చెప్పామన్నారు. పార్టీలో కష్టపడిన వారికి సరైన గుర్తింపు ఇస్తామని, యువత, సీనియర్లు, మహిళలకు పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, సీనియర్ నాయకులు చంద్రప్రకాష్, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టీడీపీ రూరల్ మండల అధ్యక్షులు శశికర్ బాబు, జయచంద్ర నాయుడు, మేసక్, శ్యామ్, ఇన్చార్జులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు, భాజపా, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళ ఉపాధికి చక్కటి వేదిక

## వన్ అండ్ ఓన్లీ ఇన్ బ్యూటీ అకాడమీ వ్యవస్థాపకులు రాధిక , సునీల్ రెడ్డి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలంటే వన్ అండ్ ఓన్లీ బ్యూటీ అకాడమీ ప్రతి మహిళ అభివృద్ధికి ఓ చక్కటి వేదికని బ్యూటీ అకాడమీ వ్యవస్థాపకులు రాధిక అన్నారు. స్థానిక అన్న రావు సర్కిల్ మున్సిపల్ పార్క్ మార్గంలోని వన్ అండ్ ఓన్లీ ఇన్ బ్యూటీ అకాడమీ ఆదివారం నూతనంగా ప్రారంభించారు. అకాడమీ వ్యాసాలు రాధిక అలాగే సునీల్ రెడ్డిలు మాట్లాడుతూ మహిళలలో చాలామంది ఆర్థిక ఇబ్బందులతో అలాగే కుటుంబ సమస్యలతో చాలామంది బయట వెళ్లి అనేక చోట్ల పని చేస్తూ జీవిస్తుంటారని అలాంటివారికి ఇది ఒక చక్కటి అవకాశమని, పేద మహిళలు తన వ్యక్తిత్వాన్ని నమ్ముకుని జీవించే వారికి ఈ బ్యూటిషన్ కోసం మంచిదని అలాగే కుటుంబ సమస్యలతో ఒంటరి జీవితాలు గడుపుతున్న మహిళలు అలాగే పిల్లలను పోషిస్తున్న మహిళ లు ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలంటే ఈ బ్యూటీ అకాడమీలో వారి పరిస్థితిలు తగ్గట్టు రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు మిస్ అండ్ మిస్టర్స్‌గా నిలవాలనుకున్న ప్రతి మహిళా ప్రతి పురుషులకి ఇది ఒక గొప్ప అవకాశమని తిరుపతి చిత్తూరు ఉభయ జిల్లాలలో వన్ అండ్ ఓన్లీ ఇన్ బ్యూటీ అకాడమీ మిస్ అండ్ మిస్టర్ నిర్వాలనుకున్న వారికి వన్ అండ్ ఓన్లీ పార్లర్ బ్యూటీ అకాడమీలో మంచి శిక్షణ ఇచ్చి శరీరాకృతులను మొఖం తేజస్సును నాజు కైనా శరీరంతో తయారయ్యాలా అకాడమీ శిక్షణలో ఇస్తుందని తద్వారా మిస్సెండ్ మిస్టర్ పోటీలలో నిలిచేందుకు అలాగే గెలుపొందేందుకు ప్రతి ఒక్కరూ తన టాలెంట్ను ప్రూవ్ చేసుకునేందుకు ఓ చక్కటి బ్యూటీ అకాడమీ అలాగే నెల్లూరు, అనంతపురం, హైదరాబాదు అలాగే పలుచోటలో అకాడమీలు ఉందని తెలిపారు లోపల మరిన్ని వివరాల కొరకు 9959777295 9959777215 ఈ నెంబర్లను సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో రాధిక సునీల్ రెడ్డిల తో డాక్టర్ సత్యల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ హరి స్థానిక మిత్రులు అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గంలో మండల కేంద్రం చిల్లకూరులో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన కూడా వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. ఆయన మాట్లాడుతూ బిగ్ టీవీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. చిల్లకూరులో నిర్వహించిన మెడికల్ క్యాంపు 449వ క్యాంపు కావడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులోనూ ఇటువంటి శిబిరాలతో వైద్య సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ రైతు ప్రధానకార్యదర్శి కొండా రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచి నెల్లూరు రామ్మూర్తి, మాజీ వార్డు సభ్యుడు బెల్లంకొండ రాజేంద్ర, ఇతర నాయకులు బెల్లంకొండ మల్లి, కొట్టు సురేష్, గెద్ది మధు, వినోద్ పాల్గొన్నారు.



## పెంచలకోనలో జనసేన ప్రత్యేక పూజలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** పాకిస్తాన్ మీద చేసిన ధర్మ యుద్ధానికి ప్రతి ఒక్కరి నైతిక మద్దతు అవసరమనీ, శత్రు మూకల పై పోరాడుతున్న సైన్యానికి, దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దైవ బలం, ఆశీస్సులు ఉండేలా భగవంతుణ్ణి ప్రార్థించినట్ల జనసేన పార్టీ నాయ కులు పేర్కొన్నారు. ఆదివారం జనసేన పార్టీ పిఓసి కె మోహన్ ఆద్వర్యంలో పెనుశీల లక్ష్మీనరసింహస్వామిగుడి పెంచలకోనలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్‌లో అమరుడైన అగ్నివీర్ జవాన్ మురళీనాయక్‌కు నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి సమయంలో మనమందరం కూడా భారతదేశ సైన్యానికి మరియు దేశ నాయకత్వానికి అండగా మతాలు, కులాలు అతీతంగా నిలబడాలని తెలియజేస్తూ భారత్ మాతాకీ జై అని నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ నాయకులు ఉప్పు సాయికిరణ్, సోమిశెట్టి మనోజ్, చెరుకూరు మధుసూదన్ రావు, జయదేవ్, సాయి, మస్తాన్, భరత్, సుభాష్, శ్రీను పాల్గొన్నారు.




## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు, డివిజనల్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి ప్రారంభించి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహణ ఉంటుందని ప్రజలు సద్వి నియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో అందరు జిల్లా అధికారులు కలెక్టరేట్ నందలి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి, అలాగే డివిజన్, మండల కేంద్రాల్లో పీజీఆర్ఎస్‌కు సంబంధిత అన్ని శాఖల అధికారులు ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.



## మాతృ దినోత్సవ వేడుకలు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మన్నే ముత్తేరి గ్రామంలో ఉన్న సాయిసేవ వృద్ధాశ్రమంలో ఆదివారం మాతృ దినోత్సవం వేడుకులను ఘనంగా నిర్వహించారు. సాయిసేవ వృద్ధాశ్రమం నిర్వాకుడు మస్తాన్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.ఎన్.విజయశ్రీ పాల్గొన్నారు. అనంతరం ఆమె చేతుల మీదుగా వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. సమావేశంలో ఉత్తమ మాతృ మూర్తులకు సన్మానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం అధికార ప్రతినిధి తిరుమూరు సుదాకర్ రెడ్డి, తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, డాక్టర్ పరుచూరి సుబ్రమణ్యం, కొక్కు శంకరయ్య, పెంచలయ్య, శ్రీదర్, దాము, కొండల్ రావు పాలన్నారు.



# ఎద్దులవారి పల్లి గ్రామంలో కార్డెన్ సెర్చ్

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని కాటప్పగారి పల్లి పంచాయతీ ఎద్దులవారి పల్లి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అదేశాల మేరకు బంగారుపాళ్యం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి నిర్వహించారు. గ్రామంలోని ట్రబుల్ పర్సన్స్ ఇళ్లలో తనిఖీలు చేయడం జరిగింది. పాతకేసులలో ఉన్న నేరస్తులకి భవిష్యత్తులో ఎలాంటి గొడవలకి వెళ్ళకుండా వార్నింగ్ ఇచ్చారు. వేసవికాలంలో జరుగు దొంగతనాల గురించి అవగాహన, సైబర్ నేరాల గురించి, రోడ్డు ప్రమాదాల గురించి వాటి యొక్క రూల్స్ అండ్ రెగ్యులషన్స్ గురించి తెలపడం జరిగింది. హెల్మెట్ ధరించడం, ఓవర్ స్పీడ్ వెళ్లకుండా ఉండటం, సీట్ బెల్ట్ దరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని చెప్పడం జరిగింది. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ వారిని సంప్రదించాలని అంతేగాని గొడవలు చేసుకోరాదని వారికి సీఐ కత్తి శ్రీనివాసులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లప్ప, హెడ్ కానిస్టేబుల్స్ మురళి, దావూద్ భాయ్, శ్రీనివాసులు, మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీ భరత్‌పై కుప్పం వైసీపీ నేతలు ఫైర్..!

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్సీ భరత్‌పై కుప్పం నియోజకవర్గ వైసీపీ నేతలు మీడియాతో మాట్లాడుతూ ఫైర్ అయ్యారు. వైసీపీ నేతలు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ మురళి, మోరసనపల్లి సర్పంచ్ భార్య నీలమ్మలు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అకారణంగా తమను వైసిపి నుండి సస్పెండ్ చేశారని ఆరోపణలు చేసారు. కుప్పంలో ఎమ్మెల్సీ భరత్ అందుబాటులో లేక వైసిపి కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వైసిపి ఆవిర్భావం నుండి తాము పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్నా మని, తమను పార్టీ నుండి సస్పెండ్ ఎందుకు చేస్తున్నారో చెప్పకుండా తమని సస్పెండ్ చేసే అర్హత భరత్‌కు లేదన్నారు. ఈ విషయంపై అందరూ కలిసి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. వైసిపి కార్యకర్తల ఆత్మీయసమావేశాన్ని నిర్వహించాలని సోషల్ మీడియాలో కొంతమంది పెట్టారని, అకారణంగా తమను సస్పెండ్‌చేశారని వారు ఆరోపించారు. గ్రామ, మండల, జిల్లాస్థాయి కమిటీలు వేయకుండా భరత్ కావాల్సిన వారికీ పదవులు ఇచ్చుకొన్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు డబ్బులు తీసుకుని పదవులు ఇచ్చారని, ఇప్పుడు లెటర్లు ద్వారా పదవులు ఇస్తున్నారని, కుప్పం వైసీపీ పార్టీలో కష్టపడిన కార్యకర్తలను పట్టించుకోలేదన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా పార్టీ అభివృద్ధి కోసం నిస్వార్ధంగా కష్టపడుతున్న తమలాంటి వారికి అన్యాయం చేయడమే కాకుండా న్యాయాన్ని ప్రశ్నించిన వారిని ఇలా సస్పెండ్ చేయడం తగదన్నారు.





## వీర జవాన్ మురళి నాయక్‌కు నివాళులు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని నలగాం పల్లి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం పాకిస్తాన్ ఉగ్రవాద దాడిలో మరణించిన గోరంట్ల మండలం తల్లి తాండ గ్రామానికి చెందిన ఆర్మీ వీర జవాన్ మురళి నాయక్ పేరుపై ఎన్‌పీ పృధ్వి అర్చన చేసి తన ప్రగాఢ సానుభూతిని భగవంతుని ముందు తెలియజేశారు. అదేవిధంగా భరతమాత మూడు రంగుల జెండాను ఊపి పాకిస్తాన్తో పోరాటాలు చేస్తున్న మన ఆర్మీ వీర జవానులకు భగవంతుని ఆశీస్సులు మెండుగా కలగాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు. భారతదేశాన్ని రక్షించే మన సైనికులకు మంచి బలాన్ని చేకూర్చాలని వారి ప్రాణాలను కాపాడాలని ఎన్ పీ పృథ్వీ తన సొంత గ్రామంలో వెలసిన వెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు. ఆయనతోపాటు కార్యక్రమంలో వెలుతురు చేను సంతోష్, నలగాంపల్లి యువత వెంకటేష్, శ్యామ్, బాబ్జి, కిరణ్, విక్రమ్,బాబు, సోము, ప్రభాస్ ఉన్నారు.

## ఆటో, స్కూటర్ ఢీ... ఒకరు మృతి

### ఆర్ అండ్ బీ నిర్లక్ష్యంతోనే నిండు ప్రాణం బలి..?

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** కొత్తగుంట సబ్ స్టేషన్ సమీపంలో ఆటో, స్కూటర్ ఢీకొని ఒకరు మృతిచెందగా, మరొకరికి గాయాలైన సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది,స్థానికులు,పోలీసుల కథనం మేరకు కొత్తగుంట నుండి నాయుడుపేట వైపు తాటికల్లుతో వెళ్తున్న ఆటో,మేనకూరు పరిశ్రమలో కార్మికుడిగా పని చేస్తూ సొంత గ్రామమైన కోటమండలం జరుగుమల్లి కొత్తపాలెంకు మోటార్ సైకిల్ పై వెళుతున్న వ్యక్తి ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయాల పాలైయ్యారన్నారు. ఉదయగిరి సుధీర్ (22) అక్కడికక్కడే మృతిచెందగా, శివ గాయాల పాలైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్ఐ చిన్న బలరామయ్య సంఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడు పేట ఆసుపత్రికి తరలించి, కేసునమోదు చేసినట్లు తెలిపారు.



**ఆర్ అండ్ బి నిర్లక్ష్యంతోనే నిండు ప్రాణం బలి...** ప్రగతికి చిహ్నాలైన రహదారులు వైయస్‌ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోక, రోడ్లన్నీ ధ్వంసమై, భారీ గుంతలతో ప్రయాణికులకు నరకం చూపాయని, అధికారంలోకి రాగానే 2025సంక్రాంతి కల్లా ప్రయాణానికి అనువుగా రోడ్లను మారుస్తామన్న కూటమి ప్రభుత్వం పెద్దల మాటలు కోటలు దాటినా చేతలు మాత్రం గడప దాటడంలేదన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆదివారం కొత్తగుంట సబ్ స్టేషన్ సమీపంలో జరిగిన ప్రమాదమే నిదర్శనమని ఆరోపణలు చేశారు. స్కూటర్, ఆటో ఢీకొన్న ఘట నలో బలైననిండు ప్రాణం ఆర్ అండ్ బీ అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు విమర్శలు చేశారు. ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతంలో ఇటీవల ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో ప్యాచ్ వర్కులు తూతూ మంత్రంగా, నాసిరకంగా నిర్వహించడంతో పనులు చేసిన కొద్దిరోజులకే రోడ్డు మరమ్మతులు గురి కావడం ప్రమాదానికి ప్రధాన కారణమన్నారు. రోడ్డుకు ఎడమ వైపున ప్రయాణించాల్సిన ఆటో గుంతల మయమైన రోడ్డులో ప్రయాణిస్తే కల్లు ఒలికి పోతాయన్న కారణంతో కుడివైపుకు రావడంతో ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొనడంతోనే ప్రమాదం చోటుచేసుకుందన్నారు. కొద్ది రోజుల క్రితం చేసిన రోడ్డు ప్యాచ్ పనులను నాణ్యతగా చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. నిండు ప్రాణం బలి కావడానికి ఆర్ అండ్ బి నిర్లక్ష్యం కూడా కారణమన్నారు. విలువైన ప్రాణం తో పాటు, తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటుండడం ఆర్ అండ్ బి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం చర్చనీయాంశమయ్యాయి.



# నగర వాసులను అలరించనున్న వసుంధర ఎగ్జిబిషన్

## – ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** వేసవి సెలవులలో, పిల్లలను పెద్దలను వసుంధర ఎగ్జిబిషన్ అలరించనున్నదని ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అన్నారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం చిత్తూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన మళ్లీ మళ్లీ వసుంధర ఎగ్జిబిషన్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎటువంటి వినోదాత్మక కార్యక్రమాలు నోచుకోని చిత్తూరు నగరంలో భారీ ఎత్తున మళ్లీ మళ్లీ వసుంధర ఎగ్జిబిషన్ పేరుతో ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రస్తుత వేసవి సెలవుల్లో విద్యార్థులకు వినోదం ఆహ్లాదం కల్పించడంలో భాగంగా చిత్తూరులో వసుంధర పేరుతో ఏర్పాటు చేయడం మంచి సమయం అన్నారు. వివిధ రకాల ఆట వస్తువులతో పాటు తినుబండారాలు అవతార్ , వేల రకాల చాపలతో కూడిన ఎక్వేరియం ఇతర వస్తువులు పిల్లలను ఎంతగానో ఆకట్టుకుంటుందన్నారు చిత్తూరు నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సైతం కుటుంబ సమేతంగా పిల్లలతో వసంతర ఎగ్జిబిషన్లో సందర్శించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో చూడ చైర్పర్సన్ కటారి హేమలత మాజీ ఎమ్మెల్సీ దొరబాబు డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి పలువు టిడిపి నేతలు, నిర్వాకులు లక్ష్మీపతి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.







## హనుమాన్ జయంతి వాల్ పోస్టర్

# ఆవిష్కరించిన ప్రతాప్ స్వామీజీ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామి అధ్యర్యం హనుమాన్ జయంతి పోస్టర్ను ఆదివారం ఆవిష్కరించడంజరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ 22వ తేదీ హనుమాన్ జయంతి ఏం చేయాల్సిన రాయల్ చెరువు కట్ట కింద మనం చదువుకున్న పాట శ్రీ కృష్ణ దేవరాయలు వారు నిర్మించబడిన యోగ ఆంజనేయ స్వామి వారి గుడి వద్ద నుండి వాహనములతో ఎనిమిది గంటలకు బైక్ ర్యాలీ సంజీరాయపురం బలిజిపల్లి పివిపురం రామచంద్రాపురం మిట్టూరు బాదురు బైక్ ర్యాలీ నిర్వహించి స్వామి వారిని ప్రతి గ్రామంలో ఊరేగింపుగా కన్నుల పండుగగా నిర్వహించి ప్రతి ఒక్కరు దేవుని యొక్క కృపకు ఆశీస్సులు నిండుగా ఉండాలని ప్రజల ందరూ సుభిక్షంగా ఆరోగ్యంగా ఉండడానికి ఈ హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్కరు ప్రతి గ్రామంలో నుంచి యువత మహిళలు అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి తిరు కళ్యాణోత్సవం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవం జయంతి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ఆదివారం తిరు కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వెదురుకుప్పం మండలం చిన్నమ్మ రెడ్డి కండ్రిగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం నుండి ఆదివారం వరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా ఆదివారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అర్చకులు వేదమంత్రాలు చదువుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి తిరు కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిపించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించి భక్తులు పరవశించారు. అనంతరం దేవర ఎద్దు ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. దేవర ఎద్దు కు ప్రతి ఇంటా హారతులు ఇచ్చారు. కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ ధర్మకర్త మిట్టపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# పోగొట్టుకున్న నగలను బాధితుడికి అప్పజెప్పిన పోలీసులు

## - నిజాయితీ చాటుకున్న వ్యాపారి వినాయక

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జీడీ నెల్లూరు మండలం కాంట్రాక్టర్ యోగానందం శనివారం హై రోడ్డు లోని ఓ బియ్యం దుకాణంలో రెండు మూటల బియ్యం కొనుగోలు చేసే సమయంలో చేతిలోని బంగారు ఆభరణాలు ( రూ.25 లక్షల విలువచేసే240) బ్యాగును బియ్యం దుకాణంలో మర్చిపోయి వెళ్ళిపోయాడు. ఇంటికి వెళ్లి చూశాక ఆభరణాల బ్యాగు కనిపించకపోవడంతో టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో నగల బ్యాగు పోయినట్లు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసిన టూ టౌన్ పోలీసులు బియ్యం దుకాణాల్లో విచారిస్తుండగా బియ్యం దుకాణం యజమాని వినాయక నగలు బ్యాగు తన వద్ద ఉందంటూ పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. రెండవ పట్టణ సీఐ నెట్టికంటయ్య తెలిపిన వివరాల మేరకు శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో జీ.డి.నెల్లూరు మండలానికి చెందిన కాంట్రాక్టర్ యోగానందం, చిత్తూరు పట్టణంలోని చిన్న విష్ణు భవన్ పక్కన ఉన్న “జ్యోతి ట్రేడర్స్” అనే బియ్యం దుకాణంలో రెండు మూటల బియ్యం కొనుగోలు చేసి తన కారులో పెట్టుకుంటుండగా, అనుకోకుండా కారులో ఉన్న బ్యాగును రోడ్డుపైనే ఉంచి మరచిపోయి బెంగళూరుకు బయలుదేరాడు. ఆ బ్యాగులో సుమారు 240 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నాయి.ఇంటికి వెళ్లి చూసుకొని బంగారు ఆభరణాలు పోగొట్టుకున్నానని తెలుసుకున్న అతను ఈరోజు చిత్తూరు టూ టౌన్ పోలీసు స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న వెంటనే టూ టౌన్ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య మరియు సిబ్బంది, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర సిబ్బంది మరియు క్రైమ్ విభాగం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. అందులో భాగంగా, అదే ప్రాంతంలో చిన్న షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్న వినాయక్ అనే యువకుడు ఆ బ్యాగును కనుగొని తన వద్ద భద్రంగా ఉంచి స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించాడు.నిజాయితీకి నిదర్శనంగా పోలీసులు విచారణ చేయగానే బ్యాగును పూర్తిగా చూపించి, అందులో ఉన్న బంగారు నగలను పోలీసుల సమక్షంలో అప్పగించారు.తరువాత ఫిర్యాదుదారుడిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, బ్యాగును ధ్రువీకరించి అందులో ఉన్న నగలను అతనికి అప్పగించగా, యోగానందం ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ వినాయక్ నిజాయితీని కొనియాడారు. కృతజ్ఞతారూపంగా రూ.5000 నగదును బహుమతిగా అందించారు.ఈ సంఘటనపై స్పందించిన చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ వినాయక్ నిజాయితీని అభినందించారు.



# రాజుల కండ్రిగ ప్రాథమిక పాఠశాలలో మోడల్ పాఠశాలల చేయాలి

**కార్వేటినగరం మేజర్ న్యూస్:** మండలంలోని ఆర్కే విబిపేట గ్రామపంచాయతీ, పరిధిలో ఉన్న రాజుల కండ్రిగ హెచ్ డబ్ల్యు గ్రామంలో ఉన్న ప్రాథ మిక పాఠశాలను.,మోడల్ ప్రైమరీ స్కూల్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, ప్రైవేటు పాఠశాలకు వెళుతున్న 36 మంది పిల్లలను తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే ఈ కార్యక్రమానికి పూర్ణ అంగీకారం తెలిపిన తల్లిదండ్రులు, దీనికి సంపూర్ణ మద్దతు తెలిపి సహాయ సహకారాలు అందిస్తున్న గ్రామస్తులకు, యువతకు, పెద్దలకు, జనసేన పార్టీ నాయకులకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక పాఠశాల చైర్మన్ దేవేంద్ర, మాజీ పాఠశాల చైర్మన్ గురు స్వామి, గ్రామ యువత, మండల అధ్యక్షులు విజయ్, నియోజకవర్గం కార్యదర్శి అన్నామలై, మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, రుద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.





# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో బహిరంగ ప్రదేశాల్లో చెత్త, వ్యర్థాలు పారపోస్తే చర్యలు తప్పవని, అపరాధ రుసుం వేసి వసూలు చేస్తా మని ఎంహెచ్వో డా. లోకేష్ స్పష్టం చేశారు. కమిషనర్ పి నరసింహ ప్రసా ద్ ఆదేశాల మేరకు ఆదివారం నగరంలోని ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. వేలూరు రోడ్డులోని ఒక షాపింగ్ మాల్ వ్యర్థాలను బహిరంగ ప్రాంతాల్లో పడేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు ఇప్పటికే నోటీసులు జారీ చేసినా.. సదరు షాపింగ్ మాల్ నిర్లక్ష్యంగా రోడ్డు పక్కన వ్యర్థాలు పడేయడంతో రూ.2వేలు అపరాధ రుసుం విధించి వసూ లు చేశారు. నగరంలోని షాపింగ్ మాల్స్, దుకాణదారులు తమ వ్యర్థాలను నిర్దేశించిన బిన్ లోనే వేయాలని, నగరపాలక పారిశుద్ధ్య కార్మికులకు అంది వాలన్నారు. రోడ్డుపై పడేస్తే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ ఆలయంలో పౌర్ణమి పూజలు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగర్ మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో నరసింహ స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** వేసవికాలం ఎండల దృష్ట్యా నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మే 12 వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు.

# పీఈడబ్ల్యూఏ ఆధ్వర్యంలో పద్మశాలి ప్రతిభా పురస్కారాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆదివారం తిరుచానూరు రోడ్డులోని పద్మశాలి కళ్యాణ మండపం నందు పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శ్రీరామ పరంధామయ్య ఆధ్వర్యంలో పద్మశాలి ప్రతిభా పురస్కారాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరామ నాగేశ్వరరావు, కార్యదర్శి రాపర్తి వెంకట్రావు, తిరుపతి పద్మశాలి సంఘం అధ్యక్షుడు డాక్టర్ సేపూరి రామ్మోహన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సందాల జయ పెరుమాళ్, తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు సందాల వాణి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల విడుదలైన పదవ తరగతి, అలాగే ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఇందులో 2025 విద్యా సంవత్సరంకు సంబంధించి 10వ తరగతి విద్యార్థుల్లో జిల్లా స్థాయిలో మొదటి స్థానం గోలి మౌనిక 594 మార్కులు,ద్వితీయ స్థానంలో బోడగల వెంకటమోక్షిత 593,తృతీయ స్థానంలో సామ సృజన 591, అవ్వారు రేవతి 591మార్కులు సాధించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్లో ప్రథమ స్థానంలో సింగంశెట్టి సంజన 988 మార్కులు, ద్వితీయ స్థానంలో శ్రీరామ రోహిత్ 982,తృతీయ స్థానంలో బోడ



వైష్ణవి 981, పూల హేమంత్ కుమార్ 981, ఉద్దంటి పెంచల తేజస్విని మార్కులు సాధించారు.వీరికి అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెడల్స్, అలాగే నగదు పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత డిగ్రీ కళాశాల జింక లక్ష్మీనారాయణ పిఈడబ్ల్యూఏ తిరుపతి జిల్లా కార్యదర్శి గండికోట వెంకటేశ్వర్లు, కోశాధికారి మేరువ వెంకటరత్నం, అఖిలభారత పద్మశాలి సంఘం కార్యదర్శి మడతనపల్లి ఓబుళపతి, పిడబ్ల్యూఏ రాష్ట్ర మహిళా ప్రతినిధి తిరుమల మాధవి శైలజ, తిరుపతి ఆర్ఎంఓ గోపవరం నరసింహులు,పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు, పిఈడబ్ల్యూఏ సభ్యులు, పెద్ద ఎత్తున పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవలో వైకాపా నేతలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం లోబావి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని శ్రీకాళహస్తి వైయస్సార్ పార్టీ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో అద్భుత విజయాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, రేణిగుంట జడ్పిటిసి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కృపాకటాక్షాలు శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని అలాగే పేద ప్రజల మోహంలో చిరునవ్వు కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అనునిత్యం ప్రజల కోసమే శ్రమించిన మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి చల్లగా ఉండాలని స్వామివారికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పగడాల రాజు, యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్,మాజీ దేవస్థానం బోర్డు మెంబర్ మున్నా రాయల్,మాజీ కౌన్సిలర్ కంఠ ఉదయ్ కుమార్,పులి రామచంద్ర, అప్పిని సుధాకర్, మోగరాల గణేష్, జనార్ధన్,జీవీకే రెడ్డి,విజయ, భారతమ్మ, చెంచయ్య నాయుడు, నారాయణ, నరేంద్ర, రాజేంద్ర, జొన్నలగడ్డ రవి, సాయి, సుధీర్, ప్రసాద్, సూర్య, యాకూబ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# వేశాలమ్మకి సారె సమర్పించిన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

**తిరుపతి, మేజర్ న్యూస్ :** గంగ జాతరను పురస్కరించుకొని వేషాలమ్మ అమ్మవారికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ సారె సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మకు టంగ్ బ్యాంకు మాజీ డైరెక్టర్ ఆర్ ముని రామయ్య, వేషాలమ్మ జాతర నిర్వహణ కమిటీ సభ్యులు అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పీ శ్రీనివాసులు, మన్నూరు జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

**పుంగనూరు మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన ఆదివారం పట్టణంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే పెద్దపంజాణి మండలం పాత వీరపల్లి గ్రామానికి చెందిన రెడ్డప్ప కుమారుడు రాజా( 21 )రామసముద్రం నుండి ద్విచక్ర వాహనంలో తిరిగి వస్తుండగా పట్టణంలోని బాలాజీ మూవీ లాంటి సమీపంలో ఆటో ఢీకొని గాయపడ్డాడు స్థానికులు గమనించి హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# రామకృష్ణ మిషన్ ఆశ్రమంలో ఘనంగా విద్యార్థి వ్రత హోమం

**తిరుపతిబ్యూరో ఎడ్యూకేషన్ మేజర్‌న్యూస్:** తిరుపతిలో స్థానిక వినాయక నగర్‌లోని రామకృష్ణ మిషన్ ఆశ్రమంలో ఆదివారం విద్యార్థినీ విద్యార్థులతో సంస్కార శిబిరం 2025లో భాగంగా విద్యార్థి వ్రత హోమం ఘనంగా నిర్వ హించారు. విద్యార్థులలో క్రమశిక్షణ, సత్ప్రవర్తన, విద్యాభివృద్ధి కలిగించేలా ఆశ్రమ నిర్వాహకులు హోమం నిర్వహించారు. ఉదయం నుంచి మంగళ హారతి, రామకృష్ణ సుప్రభాతంతో వ్రత కార్యక్ర మం ప్రారంభమైంది. వ్రత హోమంలో సంకల్ప మంత్రం జపిస్తూ బిల్వ పత్రాలతో హోమం చేపట్టి, అగ్నికి ఆహుతి ఇచ్చారు. విద్య, శరీర పోష్టి, నడవడిక, సత్యం పలకాలని, క్రమశిక్షణతో మెలిగే విధంగా విద్యార్థులచే ఐదు ప్రతిజ్ఞలతో పాటు అంత్య ప్రమా ణాలు చేయించారు.. ఆశ్రమ కార్యదర్శి సుకృతానంద మాట్లాడుతూ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చి దిద్దాడానికి తమ వంతు కృషి చేస్తు న్నామని తెలిపారు. మంచి చదువు, వ్యాయామం, సత్యం పలికేందుకు హోమం చేయించినట్లు చెప్పారు. లోక సమస్త సుఖినో భవంతు అనే అంశాన్ని వారిలో చొప్పిస్తామని అన్నారు. తల్లి దండ్రులు, గురువుల పట్ల మసలుకునే విధానాన్ని తెలియ జేస్తామన్నారు. ఇంకా వారికి యోగా, భక్తి, కర్రసాము, అర్చరీ తదితర అంశాలపై శిక్షణ ఇస్తామని తెకిపారు. దీని ద్వారా విద్యార్థులు నూతన



ఉత్సాహంతో మంచి భవి ష్యత్తును ఎంపిక చేసుకుంటారనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్కార శిబిరం సంచాలకుడు స్వామి సత్వ స్తానంద, పూజారి స్వామి, హరి కృపానంద, విశ్వరాజానంద, గీతా, హిమబిందు, సుధాకర్ తదితరులు కార్యక్రమ నిర్వహణ చేపట్టారు.

# ప్రజా సంక్షేమ నా కర్తవ్యం : ఎమ్మెల్యే ఆదిమూలం

**కేవీబి పురం, మేజర్ న్యూస్:** మండలంలోని మిద్ది కండ్రిగ కల్యాణమండపంలో సత్యవేడు స్థానిక శాసన సభ్యులు కోనేటి ఆదిమూలం అంగరంగ వైభవంగా ఘన స్వాగతం పలికిన మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆరై గ్రామస్థులు ఆరి గ్రామానికి చెందిన ఎమ్మెల్యే అభిమాని కుటుంబం ప్రైవేట్ కార్యక్రమానికి ఆదివారం మధ్యాహ్నం హాజరైన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం. తలనీలాలు సమర్పించిన ఆ కుటుంబ సభ్యులను కలుసుకొని వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు కోలాహాలంగా స్వాగతం పలికారు. మీది ప్రెస్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ నా కర్తవ్యం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని మేనిఫెస్టో తెలిపిన ప్రకారం మండలంలో కోట్లాది రూపాయలతో రోడ్లు రహదారు నిర్మాణం మందిర నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అందరూ ఐక్యత భావంతో కలిగి అభివృద్ధి పనులకు ముందు ఉండాలని ఆయన సూచించారు.ఎమ్మెల్యేతో పాటు టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు తెరని జయరాం రెడ్డి, కరపారెడ్డి కంద స్వామి, గోపి, మాజీ మార్కెటింగ్ చైర్మన్ ఎస్ విజయ్ కుమార్ నాయుడు, సర్పంచ్ బాలాజీ, డాక్టర్ పి రమేష్ మహిళలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# నడి వీధి గంగమ్మ జాతర నిర్వహణకు ఏర్పాట్లు

**- వంశపారంపర్య ధర్మకర్త సి కే బాబు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నడివీధి గంగమ్మ జాతర నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వంశపారంపర్య ధర్మకర్త మాజీ ఎమ్మెల్యే సీకే బాబు తెలిపారు. ఆదివారం నగరం లోని స్థానిక గీతా మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వంశపారంపర్య ధర్మకర్త సీకే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి జాతరలో అలంకరించే ఆభరణాలను మీడియా ముందు ఉంచారు. మాజీ ఎమ్మెల్యే వంశపారంపర్య ధర్మకర్త సి కే బాబు మీడియాతో మాట్లాడుతూ ఈనెల 13, 14వ తేదీలలో నడివీధి గంగమ్మ జాతరను నగరంలోని బజారు వీధి నందు అమ్మవారిని ప్రతిష్టించి జాతరను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అమ్మవారి దర్శనార్థం తమిళనాడు కర్ణాటక ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు తో పాటు, భక్తులకు మంచినీటి సౌకర్యం, అత్యవసర వైద్య సేవలు అందించడం కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ సెంటర్‌లో ఘనంగా జాతీయ సాంకేతిక దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక జూపార్క్ రోడ్డులోని రీజనల్ సైన్స్ సెంటర్ నందు"జాతీయ సాంకేతిక దినోత్సవం"ను ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రీజినల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ కె.శ్రీనివాస నెహ్రూ ఆధ్వర్యంలో 4వ తరగతి నుండి 6వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు విద్యుత్ ఉత్పత్తి మరియు సాంకేతిక ఆవిష్కరణ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..ఈ ప్రత్యక్ష అనుభవాల ఆధారిత అభ్యాస కార్యక్రమం విద్యార్థుల శాస్త్రం అలాగే సాంకేతికత పట్ల ఆసక్తిని పెంపొందించడానికి రూపొందించబడిందన్నారు. డైనమో (జనరేటర్) ఎలా పని చేస్తుంది, విద్యుత్తు ఎలా ఉత్పత్తి అవుతుంది, అలాగే వ్యాప్తి చెందుతుంది,హస్త చలిత టార్చ్ నిర్మాణ శాస్త్రం వంటి విషయాలను విద్యార్థులకు వివరించారు.ఈ ప్రయోగాత్మక అధ్యాయనం జనరేటర్ ద్వారా యాంత్రిక శక్తి విద్యుత్ శక్తిగా మారడం ఎలా జరుగుతుందో ప్రత్యక్షంగా నేర్చుకునే అవకాశం కల్పించారు. ఇలాంటి వర్క్ షాప్ లు భవిష్యత్తు శాస్త్రజ్ఞుల మరియు ఇంజనీర్ల అభివృద్ధికి ఎంతో ముఖ్యం అన్నారు. ఇలాంటి ప్రయోగాత్మక శ్రేణులు విద్యార్థులను ఆలోచనాత్మకంగా, సృజనాత్మకంగా అభివృద్ధి చేయడంతో పాటు శాస్త్ర విజ్ఞానంలో మక్కువను పెంచుతాయి అన్నారు.



## 15 నుండి టీటీడీ జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 15వ తేదీ నుండి శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల,శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలల్లో 2025-26 సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టిటిడి విద్యాశాఖ అధికారి టి.వెంకట సునీల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసుకునే వారు అడ్మిషన్.తిరుమల.ఓ ఆర్ జి అనే వెబ్సైట్ నందు విద్యార్థులు తమ పూర్తి వివరాలను సమర్పించాలన్నారు.ఈ అవకాశం మే 31వ తేదీ వరకు ఉంటుందన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో మాజీ స్పీకర్ ప్రతిభ భారతి



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎక్స్ స్పీకర్ ప్రతిభ భారతి. ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేసి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.



## సంతాన లక్ష్మీగా వైష్ణవి దేవి

**- మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** సంతాన లక్ష్మిగా వైష్ణవి దేవి కొలువు తీరారు. మండలంలోని పుదీపట్లలో గల స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. సంతానం కోసం మొక్కులు ముక్కుకున్న వారికి సంతాన ప్రాప్తి కలగడంతో అమ్మవారికి విశేష పూజలు చేశారు. మండలంలోని తిరువుని పల్లికి చెందిన ఆదినారాయణ రెడ్డి కృష్ణవేణి లకు సంతానం కలగడంతో ఇక్కడే తలనీలాలు సమర్పించి కోరిన కోరికలు తీర్చే వరాల తల్లిగా వైష్ణవి దేవిని ఆరాధించారు. అనంతరం పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి భక్తులకు సేవలందించారు.

## జాతీయస్థాయి బేస్ పాల్ పోటీల్లో సిఎన్ఆర్ విద్యాసంస్థ ద్వితీయ స్థానం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** సాధించాలనే తపన, పట్టుదలతోనే సులభతరంగా విజయాలను సొంతం చేసుకోవచ్చునని సిఎన్ఆర్ విద్యా సంస్థ అధినేత లోకేష్ అన్నారు. జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలలో సిఎన్ఆర్ విద్యాసంస్థ విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఇటీవల 12వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలు ఈనెల 8 నుండి 10 వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని సాంగ్లే ప్రాంతంలో జాతీయస్థాయి పోటీలు నిర్వహించారు.. ఈ పోటీల్లో ఆంధ్ర రాష్ట్రం నుండి గుడిపాల మండలానికి చెందిన సిఎన్ఆర్ పాఠశాల విద్యార్థులు పాల్గొని గెలుపొందారు. ఈ సందర్భంగా ఆదివారం కళాశాలలో వారిని అభినందిస్తూ జాతియ స్థాయిల్లో మరింత విజయాలు సాధించాలని వారికి సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉండేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ రంజిత్, ప్రిన్సిపల్ రామచంద్ర, పాఠశాల హెచ్ఎం సుధ లు కూడా క్రీడాకారులను అభినందించారు.

## తిరుపతి గంగమ్మ ఆలయానికి భారీ విరాళం



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం గ్రామదేవత శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయానికి బిసిఎన్..చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. బీసీఎన్ విద్యా సంస్థల అధినేత బీ.సీ నాగరాజ్, డాక్టర్ సునీల్ రాజ్, డాక్టర్ సాగర్ రాజ్‌లు రూ.2.70 లక్షలు భారీ విరాళాన్ని ఆలయ కమిటీ ఛైర్మన్ రవిచంద్రబాబుకు అందజేశారు. దేవస్థానంలో చేపడుతున్న "భూదానం" కార్యక్రమానికి గాను 36 చదరపు అడుగులకు 2.70 లక్షల రూపాయలు విరాళాన్ని వారు అందించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి పూలమాలలు వేసి, శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూల శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్పను కలిసిన ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్‌గా నియమితులైన డాక్టర్ శ్రీహరి రావు ఆదివారం బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రప్పను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో చంద్రప్ప నివాసానికి వెళ్లి కలిశారు. డాక్టర్ శ్రీహరి రావు, తన పదవికి సంబంధించిన విషయాలపై చంద్రప్పతో చర్చించారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో తీసుకోవాల్సిన చర్యలు, మెడికల్ విద్యలో నాణ్యత ప్రమాణాలు అంశాలపై ఇద్దరూ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా చంద్రప్ప డాక్టర్ శ్రీహరి రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఈ పదవిలో మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## పోగొట్టుకున్న నగలను బాధితుడికి అప్పజెప్పిన పోలీసులు

### - నిజాయితీ చాటుకున్న వ్యాపారి వినాయక

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జీడీ నెల్లూరు మండలం కాంట్రాక్టర్ యోగానందం శనివారం హై రోడ్డు లోని ఓ బియ్యం దుకాణంలో రెండు మూటల బియ్యం కొనుగోలు చేసే సమయంలో చేతిలోని బంగారు ఆభరణాలు ( 25 లక్షల విలువచేసే240) బ్యాగును బియ్యం దుకాణంలో మర్చిపోయి వెళ్ళిపోయాడు. ఇంటికి వెళ్లి చూశాక ఆభరణాల బ్యాగు కనిపించకపోవడంతో టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో నగల బ్యాగు పోయినట్లు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసిన టూ టౌన్ పోలీసులు బియ్యం దుకాణాల్లో విచారిస్తుండగా బియ్యం దుకాణం యజమాని వినాయక నగలు బ్యాగు తన వద్ద ఉందంటూ పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. రెండవ పట్టణ సీఐ నెట్టికంటయ్య తెలిపిన వివరాల మేరకు శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో జీ.డి.నెల్లూరు మండలానికి చెందిన కాంట్రాక్టర్ యోగానందం, చిత్తూరు పట్టణంలోని చిన్న విష్ణు భవన్ పక్కన ఉన్న "జ్యోతి ట్రేడర్స్" అనే బియ్యం దుకాణంలో రెండు మూటల బియ్యం కొనుగోలు చేసి తన కారులో పెట్టుకుంటుండగా, అనుకోకుండా కారులో ఉన్న బ్యాగును రోడ్డుపైనే ఉంచి మరచిపోయి బెంగళూరుకు బయలుదేరాడు. ఆ బ్యాగులో సుమారు 240 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నాయి.ఇంటికి వెళ్లి చూసుకొని బంగారు ఆభరణాలు పోగొట్టుకున్నానని తెలుసుకున్న అతను ఈరోజు చిత్తూరు టూ టౌన్ పోలీసు స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న వెంటనే టూ టౌన్ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య మరియు సిబ్బంది, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర సిబ్బంది మరియు క్రైమ్ విభాగం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. అందులో భాగంగా, అదే ప్రాంతంలో చిన్న షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్న వినాయక్ అనే యువకుడు ఆ బ్యాగును కనుగొని తన వద్ద భద్రంగా ఉంచి స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించాడు.నిజాయితీకి నిదర్శనంగా పోలీసులు విచారణ చేయగానే బ్యాగును పూర్తిగా చూపించి, అందులో ఉన్న బంగారు నగలను పోలీసుల సమక్షంలో అప్పగించారు.తరువాత ఫిర్యాదుదారుడిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, బ్యాగును ధ్రువీకరించి అందులో ఉన్న నగలను అతనికి అప్పగించగా, యోగానందం ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ వినాయక్ నిజాయితీని కొనియాడారు. కృతజ్ఞతారూపంగా రూ.5000 నగదును బహుమతిగా అందించారు.ఈ సంఘటనపై స్పందించిన చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ వినాయక్ నిజాయితీని అభినందించారు.



## ఉదయ్ కిరణ్ రెడ్డికి పరామర్శించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రామాపురంకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురుస్వామి రెడ్డి కుమారుడు ఉదయ్ కిరణ్ రెడ్డిని తుడా మాజీ ఛైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఉదయ్ కిరణ్ రెడ్డి ఫుట్‌బాల్ ప్లేయర్. అనంతపురం గ్రౌండ్‌లో ఫుట్ బాల్ ఆడుతుండగా ప్రమాదవశాత్తు గాయపడ్డారు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఉదయ్ కిరణ్ రెడ్డిని పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఉదయ్ కిరణ్ రెడ్డి ఫుట్‌బాల్ క్రీడలో ఉత్తమంగా రాణించాలని కోరారు. తిరిగి మరల జట్టులో చేరి ఫుట్‌బాల్ ప్లేయర్‌గా కీర్తి ప్రతిష్టలు పెంచాలని ఆయన ఉదయ్ కిరణ్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైకాపా అభివృద్ధి కోసం కష్టపడిన వారిని తొలగించడం అమానుషం

### - జడ్పిటిసి శ్రీనివాసులు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** వైసిపి పార్టీ నుండి శాంతిపురం జెడ్పిటిసి శ్రీనివాసులు, వసనాడు మురళి, మొరసనపల్లి నీలాలను పార్టీ ఆశయాలకు విరుద్ధంగా పని చేస్తున్నారని క్రమశిక్షణ కమిటీ సిఫారసు మేరకు వారిని పార్టీ నుంచి తొలగిస్తున్నట్టు ఎమ్మెల్సీ భరత్ పత్రిక ప్రకటనను విడుదల చేసారు. ఈ విషయంపై శాంతిపురం జిల్లా పరిషత్ సభ్యుడు శ్రీనివాసులు స్పందిస్తూ నన్ను మరియు కొందరు వైసిపి పార్టీ సభ్యులను తొలగిస్తున్నట్లు ఒక సోషల్ మీడియాలో పత్రికా ప్రకటన ఒకటి వెలువడిందని,ప్రజల చేత నేరుగా ఎన్నికల్లో పాల్గొనబడి ఎన్నికైనటు వంటి నన్ను కొంతమంది కార్యకర్తలు సమావేశం కావాలని కోరారు. విషయం ఏమని అడగగా వైసిపి పార్టీకి చెందిన కార్యకర్తలు సమన్వయకర్త అయినటువంటి ఎమ్మెల్సీ భరత్ కార్యకర్త లకు కష్టసుఖాలకు ఎక్కడ కూడా అందుబాటులో లేరని,మా కష్టసుఖాలు ఎక్కడ పంచుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మాత్రమే పాల్గొన్నారు.ఇది తెలుసుకున్న ఇక్కడ ఉన్నటువంటి సమూయకర్త తన బాధ్యతల మర్చిపోయి ప్రజల చేత ఎన్నుకోబడినటువంటి ఒక ప్రజాప్రతిని సభ్యత్వం నుంచి తొలగిస్తున్నట్టు అన్నారు. ఈ సంఘటనను వారి విజ్ఞతకు వారి పరిజ్ఞానానికి వదిలేస్తున్నట్టు అన్నారు. ఇక్కడ పార్టీలో చేరినప్పుడు నుంచి నిజాయితీగా నిర్భయంగా ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాల్గొన్నానని, అలాంటి వారికి తొలగించడం అనేది ప్రజలందరూ గమనిస్తున్నారు. ఈ విషయంపై పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ విషయం మీద విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని,ఏం జరిగింది తప్పు ఎవరు వైపు ఉంది అని గ్రహించి చర్యలు చేపట్టారని కోరారు. సమన్వయకర్త భరత్ రాబోయే రోజుల్లో ఇలానే కొనసాగితే పార్టీ కోసం కష్టమైన వారిని కార్యకర్తల్ని పోగొట్టు కోవలసి వస్తుందన్నారు.చుట్టూ ఉన్న వాళ్ళు పార్టీ నిజమైన నాయకులను కార్యకర్తలను గుర్తించండి గౌరవించండి అని వారికి పత్రిక ముఖంగా తెలియజేశారు. వసనాడు మురళి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారిని వదిలేసి కమిషన్ల కోసం భరత్ భజన పరులకు పదవులు కట్టబెట్టారని అన్నారు. నీలా మాట్లాడుతూ నేను వైసిపి పార్టీ ఎలాంటి పదవులు చెప్పట్ట లేదని క్రియాశీల సభ్యురాలను కూడా కాదని ఆమె అన్నారు. మమ్మల్ని పార్టీ నుండి ఎలా తొలగిస్తారని ఒకవేళ పార్టీ నుంచి తొలగించాలన్న వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు పార్టీ నుంచి తొలగించాలని ఈయనకు ఏ అధికారం ఉందని అన్నారు. నా భర్త నేను అన్నీ వదిలి పార్టీ కోసం ప్రజల కోసం కష్టపడుతుంటే ఈయన ఇలా చేయడం హేయమైన చర్య అన్నారు. ఎలక్షన్ తర్వాత పార్టీ కార్యకర్తలకు ఎంతవరకు అందుబాటులో ఉన్నారని వైసిపి పార్టీ కార్యకర్తల కష్టసుఖాలలో నేనున్నానంటూ ఎక్కడైనా ధైర్యం చెప్పాడా అని, రామకుప్పం ఎంపీపీ ఎన్నికలో, కుప్పం మున్సిపాలిటీ ఛైర్మన్ ఎన్నికలో సమన్వయకర్త భరత్ పూర్తిగా విఫలమయ్యాడని ఎన్నికల అనంతరం కేవలం ఐదు సార్లు మాత్రమే పర్యటించాలని అన్నారు. పార్టీ అధిష్టానం నిజానిజాలను తెలుసుకొని పార్టీ కోసం కష్టపడే నిజమైన నాయకులకు కార్యకర్తలకు అండగా ఉండాలని జడ్పిటిసి శ్రీనివాసులు పత్రిక ముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.





# బోయకొండ గంగమ్మకు విరివిగా విరాళాలు



**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు భక్తుల నుంచి విరివిగా విరాళాలు అందాయి. అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం నారాయణరెడ్డి పల్లి పంచాయతీ గడ్డివాండ్లపల్లికి చెందిన ఆదినారాయణ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకంకు రూ 50, 116లు అంతేకాకుండా రూ 50 వేలు విలువచేసే వెండి వడ్డానంను ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంకు అందించారు. అదేవిధంగా బెంగళూరుకు చెందిన చంద్రప్ప రూ 50 వేలు ,వెంకటేష్ రెడ్డి రూ 10వేలు అమ్మవారికి విరాళంగా అందించారు. దాతలకు గంగమ్మ దర్శన భాగ్యం కల్పించి పవిత్ర తీర్థప్రసాదాలు పంపిణీ చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# లోక సుభిక్షం కోసం విష్ణు సహస్రనామ పారాయణం





**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** ఇండియా పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో లోకం సుభిక్షంగా ఉండాలని ఇండియన్ ఆర్మీ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి మరింత బలాన్ని ఇవ్వాలన్న గ్రామంలో స్థానిక ఆర్యవైశ్య లలిత సంఘం ఆధ్వర్యంలో స్థానిక హరి మందిరము నందు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా శ్రీ లక్ష్మీ నరసింహ కరావలంబ స్తోత్రం విష్ణు సహస్రనామం పారాయణం గావించారు. ఉదయాన్నే మందిరంలోని దేవతామూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య లలిత సంఘ మహిళలు పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీ అభివృద్ధికి కృషి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధు సూధన్ రెడ్డి ఆశీర్వాదంతో శ్రీకాళహస్తి మండలం కాపు గున్నేరికి చెందిన బావు లూరు అంకయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమించినందుకు ఆదివారం బియ్యపు మధుసూధన రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బావు లూరు అంకయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పదవి కట్టబెట్టినందుకు వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ, భాధ్యతలు నిర్వర్తిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, వెంకటేష్ నాయుడు, నాగరాజా రెడ్డి,పులి రామచంద్ర, నారాయణ, మునిరజ, రవి, దిలీప్, యాకుబ్, చందు, గురుప్రసాద్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# భగవద్గీత ఆధునిక జీవితం



**పలమనేరు మేజర్ న్యూస్ :** ప్రముఖ రచయిత కవి,యోగా మాస్టర్ విశ్వర్షి శ్రీ వాసిలి వసంతకుమార్ (యోగాలయ, హైదరాబాద్ ) పలమనేరులో ఈనెల 13వ తేదీ మంగళవారం ఆధ్యాత్మిక సాహిత్య కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం నాలుగు గంటల నుండి ఆరు గంటల వరకు పలమనేరు ప్రభుత్వ గ్రంథాలయంలో సాహిత్యం సామాజికం అనే అంశం పైన ఆయన ప్రసంగిస్తారు. రచయితలతో ముఖాముఖి లో పాల్గొంటారు. అనంతరం స్థానిక బసవన్న గుడి ప్రాంగణంలో భగవద్గీత-ఆధునిక జీవితం కొత్త కోణంలో గీతారహస్యాలు అని అంశం పైన ప్రసంగిస్తారు. శ్రీమహేశ్వర ధ్యానయోగసైన్స్ అకాడెమీ,పలమనేరు రచయితల సంఘం వారు సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్.మాధవ్, నిర్వాహకులు రంగనాథ్, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి కోరారు.

# ద్విచక్ర వాహనం కిందిపడి పడి వ్యక్తికి గాయాలు



పుంగనూరు మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనం అదుపుతప్పి తుర్లపల్లి క్రాస్ వద్ద వ్యక్తికి గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే చౌడేపల్లి మండలం ఆమెని గుంటగ్రామానికి చెందిన రెడ్డప్ప కుమారుడు చిన్నబ్బా సొంత పనులు నిమిత్తం పెద్దపంజానికి వెళ్లిఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో తుర్లపల్లి క్రాస్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో చిన్నబ్బ తీవ్రంగా గాయపడ్డాడువెంటనే గమనించిన స్థానికులు పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శాస్త్రోక్తంగా గురు సంక్రమణ పరిహార పూజలు

## - అఖండ భారత విజయం కోసం సుదర్శన హెూమం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పుష్పగిరి మఠంలో ఆదివారం గురు సంక్రమణ పరిహార హెూమ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. బృహస్పతి వృషభరాశి నుంచి మిథున రాశిలోకి ప్రవేశించిన సందర్భంగా ఈ పూజలు చేశారు. శివశక్తి సేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో తొలుత గణపతి పూజ నిర్వహించి కలశ స్థాపన చేశారు. కలశ పూజ అనంతరం హెూమ గుండం వెలిగించి గణపతి, లక్ష్మి గణపతి, గురు సంక్రమణ పరిహారం తదితర పూజలు చేశారు. ఈ హెూమ పూజలు చేస్తున్న సమయంలో గురు దక్షిణామూర్తి ప్రతిమకు వివిధ సుగంధ ద్రవ్యాలతో సర్వాభిషేకాలు నిర్వహించారు. తర్వాత కలశ జలంతో అభిషేకించి స్వామి ప్రతిమను విశేషంగా అలంకరించి భక్తాదులకు దర్శన భాగ్యం కల్పించారు. వేదపండితులు వేదమంత్రాలు పవిత్రమై సాగగా గురు సంక్రమణ పరిహార హెూమ పూజలు దిగ్విజయంగా జరిగాయి. తర్వాత భారత, పాక్ ల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణ పరిస్థితుల్లో అఖండ భారత విజయం కోసం సుదర్శన హెూమం పూజలు నిర్వహించారు. ఈ హెూమ పూజల్లో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురు దక్షిణామూర్తి దర్శనం చేసుకుని పరవశించిపోయారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివశక్తి సేవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు జయసుధ, కార్యదర్శి సిద్దులయ్య నాయుడు, కోశాధికారి నీలకంఠం గురుకుల్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి చిత్తూరు జిల్లా ఏపీజేవీఓ అండ్ వీఎల్ఓ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవం



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ అండ్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలు ఆదివారం స్థానిక ఎన్జీవో హెూమ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కేవీ రాఘవులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా యూనియన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి విజయసారథి వ్యవహరించారు. పారా వెటర్నరీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించారు. ఐక్యమత్యంతో పోరాడి పారా వెటర్నరీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లా వారా వెటర్నరీ అసోసియేషన్ నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా లోకనాథం, అసోసియేట్ అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా చిట్టి బాబు, ఉపాధ్యక్షులుగా నరసింహులు, శివకుమార్, అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. అలాగే సహాయ కార్యదర్శిగా ప్రదీప్ కుమార్, శ్రీనివాసులు కోశాధికారిగా వసంత కుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శశిధర్ రెడ్డి, సేవా నాయక్ లతోపాటు ఉమ్మడి జిల్లాల పారా వెటర్నరీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# చైన్ స్నాచింగ్ కేసుల్లో నిందితుడి అరెస్ట్

## - 45 గ్రాముల చోరీ సొత్తు స్వాధీనం

**నగరి, మేజర్‌న్యూస్:** జిల్లా యస్‌పి మణికంఠ ఛందోలు ఆదేశాల మేరకు, నగరి సబ్-డివిజన్ పరిధి లో జరిగిన చైన్ స్నాచింగ్ కేసులపైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. నగరి పరిసర ప్రాంతాల్లోను, తమిళనాడు రాష్ట్ర సరిహద్దులలో సిసి కామెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. చుట్టు పక్కల పాత నెరస్థులతో పాటు, అనుమానితుల పైన ప్రత్యేక నిఘా పెట్టడం జరిగింది. ఉదయం 7 గంటలకు నగరి ఇన్స్పెక్టర్ యన్. విక్రమ్ రాబడిన సమాచారం మేరకు, నాగలాపురం జంక్షన్ వద్ద విజయపురం మండలం ఇల్లత్తూరు గ్రామానికి చెందిన అజిత్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా, అతను నగరి పోలీస్ స్టేషన్ పరిధి లోని ఆనంతప్పనాయిడు కండ్రిగ వద్ద, విజయపురం మండలం లోని పన్నూరు సబ్-స్టేషన్ వద్ద ద్విచక్ర వాహనంలో వచ్చి మహిళల మెడలో చైన్ స్నాచింగ్ చేసి బంగారు అభరణాలు దొంగతనం చేసినట్లు గా గుర్తించడమైనది, అదే విధంగా కనకమ్మసత్రం వద్ద చైన్ స్నాచింగ్‌కి ప్రయత్నించినట్లు గుర్తించడమైనది. అతని వద్ద నుండి నేరానికి ఉపయోగించిన ఒక అపాచీ మోటార్ సైకిల్ మరియు చోరీ చేసిన 45 గ్రాముల బరువు గల రెండు బంగారు బొందు చైనులు (మార్కెట్ విలువ ప్రకారం సుమారు 4 లక్షల విలువ కలది) అతని వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో ప్రతిభ కనపరచిన సిబ్బంది లోకనాథం, గణేష్, ధన కోట, రమేష్ లను అభినందించడంతో పాటు రివార్డు లు ఇవ్వడం జరిగింది. అరెస్ట్ చేసిన నిందితుడు జిల్లాలోరి విజయపురం మండలం ఇళ్లత్తూరు గ్రామానికి చెందిన రజని కొడుకు అజిత్ గా వివరించారు.

# "లూపస్"అనేది నివారణ లేని చర్మవ్యాధి

## -డాక్టర్ దామోదరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** "లూపస్"అనేది నివారణ లేని చర్మవ్యాధి అని శుభోదయం హాస్పిటల్ అధినేత డాక్టర్ దామోదరం అన్నారు. ఆదివారం ప్రపంచ "లూపస్"దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కరకంబాడి రోడ్డులోని వినాయక సాగర్ నందు డాక్టర్ దామోదరం నేతృత్వంలో వినాయక సాగర్ వాకర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రెడ్డప్ప, వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ దామోదరం మాట్లాడుతూ..లూపస్ అనే చర్మవ్యాధి నివారణ లేనిదని, దీనిపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది మే 10న జరుపుకునే కార్యక్రమం అని ఆయన వివరించారు.ఇది ఒకప్పుడు ప్రాణాంతకం అయిన చర్మవ్యాధి అయినప్పటికీ,ఇప్పుడు దీర్ఘకాల చర్మవ్యాధిగా పరిగణించబడుతోందని అన్నారు.అనంతరం ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..లూపస్ అనేది దీర్ఘకాలిక అంటువ్యాధి అని,దీనివల్ల అలసట నీరసం కీళ్లవాపు,తరచు తలనొప్పి రావడం వంటివి ఈ వ్యాధి లక్షణాలని తెలిపారు.డాక్టర్ రెడ్డప్ప మాట్లాడుతూ లూపస్ వ్యాధికి కారణం వ్యాధి నిరోధక శక్తిని అందించే కణాలపై అంతర్గత దాడి.అయితే మిగతా ఆటో యూనియన్ వ్యాధులకు లూపస్ కు తేడా ఉంటుందన్నారు.మిగిలినవన్నీ శరీరంలో ఏదో ఒక అవయవానికి పరిమితమైతే లూపస్ మాత్రం శరీరంలోని చాలా వ్యవస్థలకు విస్తరిస్తుందని,ఈ వ్యాధి బారిన అధికంగా మహిళలు పడుతున్నారని పేర్కొన్నారు.కాబట్టి ప్రజలు ఈ లూపస్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా 50 మంది వాకర్స్ కు టీ షర్టులు,క్యాప్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్రమణ్యం రాజు, గౌరవ అధ్యక్షుడు రామస్వామి, కార్యదర్శి లాయర్ చంద్రయ్య, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు సాయిబాబా రెడ్డి, శాంతి, వెంకట్ రాయల్, కృష్ణంరాజు, విజయకుమార్ రాజు, నాగమణి, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.



# 10 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆదివారం రేణిగుంట మండలం, మామండూరు నార్త్ బీట్ వద్ద అటవీ అధికారులు 10 ఎర్రచందనం దుంగలతో పాటు,కారును అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం తిరుపతి అటవీ క్షేత్రాధికారి సుదర్శన్ రెడ్డికి వచ్చిన రహస్య సమాచారం మేరకు ఆదివారం ఉదయం నాలుగు గంటలకు మా మండూరు నార్త్ బీట్ వద్ద అటవీ అధికారులతో కలిసి ఆయన తనిఖీలు చేపట్టారు. ఇదే సమయంలో ఆ మార్గంలో కేఏ3 ఎంసి 4481 నెంబరు గల కారు అతి వేగంగా రావడం అధికారులు గమనించారు. ఆపమని విజిల్స్ వేసినా, ఆ కారు ఆగకుండా వెళ్లిపోవడం జరిగింది. అప్రమత్తమైన అధికారులు ఆ కారును వెంబడించగా, దీనిని గమనించిన కార్ డ్రైవర్ కారును రోడ్డు పక్కన ఆపి పారిపోయాడు. ఆ కారు దగ్గరికి వెళ్లిన అధికారులు కారును క్షుణ్ణంగా పరిశీలించగా అందులో 10 ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గుర్తించారు. వాటి బరువు సుమారు 250 కేజీలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.వాటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడిలో తిరుపతి అటవీ క్షేత్రాధికారి (ఎఫ్ఆర్ఓ) సుదర్శన్ రెడ్డి, మామండూరు డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.గౌస్ కరీమ్, సెక్షన్ ఆఫీసర్ ఏపీ శరవణ కుమార్, ఎఫ్‌బిఓలు జాన సాయ్యల్, కె.అరవింద్,అలాగే బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.



# మాతంగి వేషంలో గంగమ్మను దర్శించుకున్న భక్తులు

(మొదటిపేజీ తరువాయి)

మెడలో పూలహారం వేసుకుని. ఒడిబాల కట్టుకొని అందులో అక్షింతలు, దువ్వెన, భరిణ, రవిక గుడ్డ, పసుపు కుంకుమలు పెట్టుకుంటారు. మాతంగి వెయ్యికళ్ల దేవతని ముఖానికి, ఒళ్ళంతా నల్లని ఎర్రని బొట్లు పెట్టుకుని. పలకలు వాయిస్తూ, కొమ్ములు ఊదుతూ మాతంగి వేషగాళ్లు లయబద్ధంగా చిందులు వేస్తూ వచ్చి అమ్మవార్లను దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు.











# భూ కేటాయింపుల్లో రెవెన్యూ లీలలు



(మొదటిపేజీ తరువాయి)

భూ వివాదాలపై ఫోకస్ పెంచాలని తమ నివేదికలో సూచించింది. అంతే కాకుండా భూములకు సంబంధించిన అన్ని లెక్కలు తేల్చేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈవిధానాన్ని అవలంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని పై జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు కూడా కూటమి ప్రభుత్వం జారీ చేసింది. రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా నేతృత్వంలో ఇప్పటికే ఫ్రీ హోల్డు భూములకు సంబంధించి విచారణ పూర్తి కావటంతో అక్రమాల లెక్కలు తేలాయి. మరోవిడత పునః పరిశీలన జరిపిన అనంతరం దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఫ్రీ హోల్డు ఆసైన్మెంట్ వ్యవహారం రెవెన్యూశాఖను కుదిపేస్తోంది. మరోవైపు ఫ్రీ హోల్డులో అవకతవకలకు బాధ్యులైన వారిపై చట్ట పర చర్యలకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. గత ప్రభుత్వం 2023 డిసెంబర్ 18వ తేదీన జారీచేసిన జీవో 596 ప్రకారం 22-ఏ నుంచి ఆసైన్స్ భూములు, ఇనాం, షరతుల గల పట్టాలను ఫ్రీ హోల్టు చేసేందుకు వీలు కల్పిస్తూ ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయనే ఆరోపణలు రావటంతో విచారణ కమిటీలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి వివరాలను సేకరించాయి. మొత్తం భూముల్లో జీవో మార్గదర్శకాల ప్రకారం అవకతవకలు జరిగాయని తేల్చింది. రెవెన్యూ శాఖలో అప్పటికే రిజిస్టర్ అయిన భూములను గుర్తించింది. దీంతో ఫ్రీ హోల్డు రిజిస్ట్రేషన్ల ప్రక్రియను నిలుపుదల చేసింది.. నిన్నటి వరకు ఫ్రీ హోల్డు రిజిస్ట్రేషన్ల నిలుపుదల కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫ్రీహోల్డు భూముల వ్యవహారంలో రాజకీయ ప్రముఖులతో పాటు వివిధ జిల్లాల్లో తహశీల్దార్లు, కొందరు కలెక్టర్లు కూడా బాధ్యులుగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ భూములకు సంబంధించిన లోపభూయిష్టమైన విధానాల నేపథ్యంలో పూర్తిస్థాయిలో ఆధ్యయనం చేయాలని నిర్ణయించింది. అంతేకాదు జిల్లా స్థాయిలో అసైన్డ్ ల్యాండ్ల రివ్యూ కమిటీలను ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన కేసులను పునఃపరిశీలన జరపనున్నారు. క్లయిమ్ చేసిన విస్తీర్ణంలో మేర వ్యత్యాసాలు ఉన్నట్లు తేలింది. 22ఏ భూములకు సంబంధించి రీనోటిఫికేషన్ జారీ చేయటంతో పాటు అవకతవకలకు పాల్పడిన ఉద్యోగులపై ఏపీ అసైన్డ్ ల్యాండ్స్ (పీవోటీ యాక్ట్)-1977 ప్రకారం చర్యలు తీసుకుని అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగిన ఫ్రీ బోల్డు భూముల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలనేది ప్రభుత్వ భావన. కాగా ఫ్రీ హోల్డు సేల్ డీడీలకు సంబంధించి కూడా ప్రభుత్వం నిబంధనలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇదిలా ఉండగా పరాధీనమైన ప్రభుత్వ భూమిని అప్గ్రేడ్ చేసి రికార్డుల నవీకరించేం దుకు ప్రభుత్వం కలెక్టర్లకు గడువును నిర్దేశిం చింది. ఇప్పటికే కొన్ని జిల్లాలకు సంబంధించిన సమగ్ర సమాచారం మార్చి 31 నాటికి అందింది. కాగా తహశీల్దార్లు, ఆర్డీఓలు, సబ్ కలెక్టర్లు, జేసీలు తనిఖీలు మే నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించింది. నిబంధనలు ఉల్లంఘిన జరిగిన చోట్ల కూడా రికార్డులను సర్వే నెంబర్లతో సహా రూపొందించి జూన్ నెలాఖరులోగా స్వాధీన ప్రక్రియ చేపట్టటంతో పాటు జులై 5వ తేదీ నాటికి పూర్తి చేయాలని మార్గదర్శకాలు జారీ చేసింది. జిల్లాల వారీ అన్యాక్రాంతమైన భూమిని అడ్వాన్స్ పొసెషన్లోకి చేర్చే ప్రక్రియను జులై నెలాఖరులోగా చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం వంద గజాలలోపు నిరభ్యంతర ప్రభుత్వ భూములను అర్హతను బట్టి రిజిస్ట్రేషన్ చేయాలని ఇప్పటికే ప్రకటించింది. ఇందులో భాగంగా ఉమ్మడి తిరుపతి జిల్లాల్లో వందల దరఖాస్తులను స్వీకరించారు. ఈ ఏడాది ఆగస్టులోగా దరశఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి కన్వేయన్స్ డీడ్అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో పాటు గత ప్రభుత్వం మంజూరు చేసిన సెంటుభూమి ఇళ్ల పట్టాల్లో ఇళ్లు నిర్మించుకోని వాటిని రద్దు చేయటంతో పాటు అప్పట్లో జరిగిన అవకతవకలపై విచారణ జరుపుతోంది. అలాగే కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు 3 సెంట్లు, పట్టణ నిరుపేదలకు 2 సెంట్ల చొప్పున అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది. దీంతో గతంలో అన్యాక్రాంతమైన భూములు, వివాదాస్పద భూములను విచారణ జరిపి సమగ్ర విధానాన్ని అమల్లోకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాగా పరిశ్రమలకు కేటాయించే భూములకు మార్కెట్ విలువ ను ఎప్పటికప్పుడు అంచనా వేయాల్సిందిగా సంబంధిత జాయింట్ కలెక్టర్లకు ఆదేశాలు అందాయి. లీజు లేదా విక్రయాలకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. సమగ్రభూ విధానాన్ని అమల్లోకి తెచ్చేం దుకు అవసరమైతే చట్ట సవరణలు కూడా తీసుకురావాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.



## ఉత్తమ తెలుగుదేశం కార్యకర్త అవార్డు



**కేవీబి పురం, మేజర్‌న్యూస్:** ఉత్తమ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా కళాత్తూర్ గోపీనాథ్ రెడ్డి ఎం మునుస్వామి యాదవ్ను గుర్తించి వారికి మెమెంటోల్ ల్ని అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు మెమెంటోల్ను అందజేస్తూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని చెప్పారు. నియోజకవర్గంలో అందరూ ఐక్యంగా ఉండి దేశం పార్టీ బలోపేతానికి స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతంగా జరిపించాలని వారికి సూచనలు అందించారు.
అనంతరం గోపీనాథ్ రెడ్డి మునిస్వామి యాదవులు మండలంలో అభివృద్ధి పనుల గురించి సమస్యలను గురించి వారికి విన్నవించారు.ఆయన అందుకు సానుకూలంగా స్పందిస్తూ చర్యలు చేపడతామన్నారు హామీ ఇచ్చారు.

## స్టేట్ ప్రెసిడెంట్ గా అనిల్ కుమార్



**పలమనేరు మేజర్ న్యూస్:** గంగవరం మండలంలోని ఎం బి ఎస్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం మధ్యాహ్నం అవర్ విజిలెన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవర్ విజిలెన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ సత్య కన్నదాసన్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మన విధి విధానాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. అనంతరం కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో స్టేట్ ప్రెసిడెంట్ గా అనిల్ కుమార్, ముబారక్, బాలాజీ, ఎంబీఎస్ సయ్యద్ నవాజ్, శేఖర్ బాబు, ఉదయ్ కుమార్, వీరి అందరినీ అవర్ విజిలెన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ సత్య కన్నదాసన్ నియమించడం జరిగిందన్నారు. మీరు ఎన్నిక కావడం పట్ల పలువురు స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## తిరుపతి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**పలమనేరు మేజర్ న్యూస్:** శ్రీ తిరుపతి గంగమ్మ తల్లికి ప్రత్యేక గా కమ్మ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు గంగమ్మ తల్లికి పూజలు అభిషేకాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.జాతీయ రహదారి గుండా మేళ తాళాలతో గంగమ్మ గుడి వద్ద వరకు రావడం జరిగింది. అదేవిధంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పహల్గాంలో జరిగిన ఉగ్రవాద చర్యలకు దీటుగా పాకిస్తాన్ ఇండియా గత రెండు రోజులుగా యుద్ధ సమయంలో మరణించిన మురళి నాయక్ కుటుంబానికి తమ మద్దతును తెలియజేశారు. అనంతరం గంగమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య నాయుడు, బాబు నాయుడు, అమర్నాథ్ నాయుడు, దాము నాయుడు, పురుషోత్తం నాయుడు, కమ్మ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## దేశంకోసం వీర మరణం పొందిన తెలుగు ముద్దు బిడ్డ మురళి నాయక్‌కు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నివాళులు

**పలమనేరు మేజర్ న్యూస్:** ఆదివారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురు రాజారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత్- పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో దేశంకోసం వీరమరణం పొందిన మన సత్యసాయి జిల్లా కు చెందిన తెలుగు ముద్దు బిడ్డ మురళి నాయక్ వీరమరణం పొందారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. తెలుగు జాతి గర్వించదగ్గ బిడ్డను కన్నందుకు వారి తల్లిదండ్రులకు, వీర సైనికుడు మురళీ నాయక్ కి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పలమనేరు శాఖ పక్షాన ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు క్రిష్ణమూర్తి, గౌస్, వీరబ ద్రగౌడు, ఆంజప్ప,మోహన్, అక్బర్ బాషా, మస్తానీ, చంద్రశేఖర్, మాలతి, జక్రియా, సుబ్రమణ్యం రెడ్డి, రామానాయుడు,గురు సామి నాయుడు, రమేష్ బాబు, మస్తాన్, స్వామినాథన్, శ్రీనివాసరావు, చంద్రారెడ్డి, వెంకటేశు, చెంగులయ్య, నారాయణప్ప, చక్రపాణి శెట్టి, సెల్వకుమార్, సోమశేఖర్, ప్రకాష్,నిజాంసాబ్, పెన్షనర్లు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



## మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఘన సన్మానం

### - వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ వి. హరి ప్రసాద్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన వి. హరి ప్రసాద్ రెడ్డి శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని వారి స్వగృహంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ రెడ్డి తన నియామకానికి మద్దతుగా నిలిచినందుకు మధుసూదన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంలో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ హరి ప్రసాద్ రెడ్డి విద్యార్థి నాయకుడిగా ప్రారంభించి, రాష్ట్రస్థాయిలో పార్టీ బాధ్యతలు నిర్వర్తించే స్థాయికి ఎదగడం అభినందనీయం. పార్టీకి అంకితభావంతో పనిచేసే యువతకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పెద్ద పీట వేస్తోంది అన్నారు. గతంలో వలె ప్రజా సమస్యలు, యువత సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలను విస్మరించి, రాజకీయ కక్షతో ప్రజలపై అక్రమ కేసులు నమోదు చేస్తోంది. రాజ్యాంగ విలువలను పరిగణలోకి తీసుకోకుండా పాలన సాగుతోంది. ఈ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీద ఉంది" అని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మాజీ వాక్ఫ్ చైర్మన్ షేక్ సిరాజ్ భాష, కామీ వెంకటేశ్వర్లు, డిజె సుధీర్ కుమార్ , సదాశివ , యూనివర్సిటీ ఇంచార్జ్ పోతు మురళీధర్, హేమంత్ కుమార్ రెడ్డి , నరేష్, జ్ఞానేందర్ రెడ్డి, విద్యార్థి, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.



## పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొస్తాం

**రామచంద్రపురం మేజర్ న్యూస్:** మండలంలోని సొరకాయల పాలెం ఉన్నత పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు చినబాబు అన్నారు ఆదివారం హై స్కూల్ ప్రాంగణంలో 1999 2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు పాఠశాలకు చేరుకోవడానికి పూర్వ విద్యార్థుల సహకారంతో ఉచితగా ఆటోలు ఏర్పాటుకు కృషి చేస్తామ న్నారు. పాఠశాల గదులు మరమ్మతులు రంగులు వేయించడానికి రెండు లక్షల 47 వేలు ఖర్చు చేశామన్నారు. విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను దుశాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకలను అందించారు. ఈ కార్యక్రమంలో గురువులు రాధాకృష్ణ, నారాయణ చారి, మార్కొండ నాయుడు, షణ్ముగం, వీర రాఘవులు నాయుడు, గంగిరెడ్డి, గోపాల్, పూర్వ విద్యార్థుల సంఘం ఉపాధ్యక్షులు నీలారాణి, కార్యదర్శి మధుసూదన్, కోశాధికారి ముని చంద్ర నాయుడు, 1999 - 2000 బ్యాచ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కార్వేటినగరం వాసికి కవిరత్న

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం గంగమాంబాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు కరణం గిరిబాబుకి కవిరత్న జాతీయ ప్రతిభా పురస్కారాన్ని ఈ నెల 10,11 తేదీల్లో రెండు రోజులపాటు వైభవంగా జరిగిన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల్లో భాగంగా ఏలూరు పట్టణంలోని మహాలక్ష్మి గోపాలస్వామి కళ్యాణమండపంలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా అందుకున్నారు. కరణం గిరిబాబు తెలుగు భాష, తెలుగు సాహిత్యం, తెలుగు వైభవం, తెలుగు సంస్కృతి - సంప్రదాయాలు, తెలుగు కళల పరిరక్షణకు మరియు అభివృద్ధికి చేస్తున్న సేవలను గుర్తించి వారిని కవిరత్న జాతీయ ప్రతిభా పురస్కారంతో జ్ఞాపిక, శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. వీరితో పాటు వారి సోదరుడు కరణం శివప్రసాద్ కూడా కవిరత్న జాతీయ ప్రతిభా పురస్కారం అందుకోవడం విశేషం. అలాగే చిత్తూరు పట్టణానికి చెందిన కరణం పురుషోత్తం తెలుగు భాషా సేవా పురస్కారం అందుకున్నారు. కార్యక్రమంలో వివిధ జిల్లాలకు, రాష్ట్రాలకు చెందిన కవులు, రచయితలు మరియు కళాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తనను ఎంపిక చేసి అభినందించిన నిర్వాహకులు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ రమావతికి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థసారథికి మరియు నిర్వాహకులకు,తెలుగు భాషాభిమానులకు, కార్వేటినగరం మండల ప్రముఖులకు, గ్రామస్థులకు, విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు.



## నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నేడు చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉ.9 గం.కల్లా తప్పక హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.దీని తో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.